# నా స్మృతిపథంలో....!! +

రచన:
శ్రీ శివ. శంఖర్

గోడగడియారం నవవిద్యుక్త ధర్మం ప్రకారం "టంగ్" "టంగ్" మంటూ రాత్రివేళ పదిగంటల వరకూ గంటకొట్టి యికతాను అలసి పోయినట్టు ఆగి పోయింది.

ఏమండీ! అంటూ "సుజాత" చేత పాలగ్లాసుతో గదిలో ప్రవేశించింది. గానీ నాకు అంతా అయోమయంగా ఉంది. గంటక్రితం వీధిలో జరిగిన అలజడికి ఆ విషాదఘట్టం నన్ను యొకరో వెక్కిరిస్తూయున్నట్టు, నా యీచిన్ని హృదయాన్ని యెవరో నలిపి వేస్తూయున్నట్టు ఉంది.

ఏమండోయ్! మిమ్మల్నే! ఏంటా పరధ్యానం! అంది నా భార్య "సుజాత"

అంతవరకూ మరో ప్రపంచంలో విహరిస్తూయున్న నేను హఠాత్తుగా తెలుసుకున్నాను. ఊఁ అనిమాత్రం అనగలిగాను.

"అయ్యోవ్రాత! ఆ పిచ్చిదాన్ని చూసాక మీకూ పిచ్చి పట్టేలావుందే!" ఊఁ పాలుత్రాగండి! అంటూ సహజధోరణిలో గ్లాసు మరీదగ్గరగా చేర్చింది.

"సుజా!" ఆమె......! అంటూ నానోటిని వేనే నొక్కుకున్నాను.

ఆమె ఎవరండీ? అసలు ఏం జరిగింది? అంటూ ప్రశ్నలు కురిపించటం మొదలు పెట్టింది నా శ్రీమతి.

"బెంగుళూరు" లో "రామమోహనరావు" గారు పేరుమోసిన వకీలు. ఆయనకు "శీలావతి" అనేకుమార్తె ఉండేది. ఆమె బి. ఏ. డిస్టింక్షన్‌లో పాసయ్యింది. ఉత్తచదువేకాక మొగలిరేకలాంటి శరీరచ్ఛాయతో సారథ్యంగా విలసిల్లేది ఆ "శీలావతి"! కాలేజీలో 'క్వీన్' లాగ చలామణి అయ్యేది.

"సజాత" కు ఈ విషయం తల తిమ్మెక్కించి ఉంటుందని భావించాను, కారణం తోటి 'స్త్రీ' ని పొగుడుతూ వుంటే ఆమె ఓచ్వదలదా? గానీ నేను అనుకున్నది జరుగలేదు. ఈభికారిణి, పిచ్చిదే 'శీలావతి' అనుకొని, ఆమె జీవితచరిత్ర, ఆమె పతనం వినాలనే కుతూహలంతో కాబోలు నన్ను స్వయంగా పాలు త్రాగించింది.

అయితే ఏమైంది? అంటూ తిరిగి "సుజాత" నన్ను ప్రశ్నించింది.

"శీలావతి" కాలేజీలో అడుగు పెట్టగానే ఆటు అరవైయేండ్ల ప్రిన్సిపాల్ మొదలు యిటు యిరవైయేండ్లు పూర్తికాని విద్యార్థులకు, లెక్చరర్లకు, ప్రొఫెసర్లకు చక్కిలిగింతలు పెట్టింది. ఉర్రూత లూగించింది ఆమె దృష్టిలో పడటానికి నానామంది కుర్రకారులు వెర్రి మొర్రి వేషాలువేసారు. అంటూ ఉండగానే=

మరి తమ సంగతో! అంటూ "సుజాత" వ్యంగంగా నవ్వింది.

భగవంతుని సృష్టిని ఏమానవుడు, ఏజీవి చూచి ఆనందిచ గోరడు? యెవడు చేరదీసుకొన ప్రయత్నించడు?? అదే నాతత్వం. అంతేగాని విఫలుడనైనావనే విచారంతో విన్నూత్న వికారాలు నాలో ఆనాడు గాని యీనాడుగాని లేవు. రాబోవు? "శీలావతి" నూతనంగా ప్రవేశించిన "ప్రసాద్" అనే ఇంగ్లీషు ప్రొఫెసర్‌తో చాలా చనువుగా మాట్లాడేది. ఆమెకు ఆయన నచ్చాడేమో? 'లోకోభిన్నరుచి' అన్నారు. "ప్రసాద్" వికలాంగుడు కాకపోయినా ఉత్త కత్రి వాడు! అయితే మాత్రం ఏం? యుక్తవయస్కుడు. పైగా విద్యావిజ్ఞాల ఖని అని "శీలావతి" ధోరణి! వీరియువురి కలియక ప్రణయానికి దారితీసింది. అప్పుడే యిది గమనిస్తూ "శీలావతి" పై ఆశలు పెట్టుకున్న "రాజు" అంటే కాలేజీ సీనియర్ బీచ్‌లో ఒకపొగరు బోతు యీ ప్రణయకలాపాలు కల్లాపులా గోడల మీదకు అనేక రంగుల్లో, వివిధరీతుల్లో యెక్కించాడు ప్రొఫెసర్ "ప్రసాద్‌ను" ప్రిన్సిపాల్ గారు స్వయంగా పిలిచి భోగట్టా చేసారు.

నమ్రతతో "ప్రసాద్" మాత్రం తాను "శీలావతి" ని పెళ్ళి చేసుకోబోతున్నానని, అందుకు వకీలు గారి అనుమతియే అవసరం అనిచెప్పాడు. "ప్రిన్సిపాల్" లోకజ్ఞానం తెలిసిన వాడుకాబట్టి లోన యీర్ష్యవున్నా పైకిమాత్రం "గుడ్" అంటూ శుభాశీస్సులు అందజేసాడు।

తాను పేరుపడ్డ వకీలుయే! కోర్టుహాలులో అయితే ఖూనీకేసులను సహితం రూపుమాపు చేయగలడు. నందిని-పందిగాను, పందిని-నందిగాను మార్చి చూపించ గలడు! గానీ యిది 'స్త్రీ' హృదయం. యిలాంటి వకీల్సు వందలాదిమంది ఏకమైనా మార్చలేరు. పైగా తానులోగడ యిచ్చిన చొరవయే యీనాటి యీపెళ్ళి ప్రస్తావనకు మూలం! యిప్పుడు "ప్రసాద్" అన్యకులస్థుడని గాని, తమకులం అగ్రకులం అనిగాని అనుకోటానికికూడా తావులేదు. యిది ఫీజుపుచ్చుకుని అక్రమ పద్ధతియని తెల్సికూడా క్రమపద్ధతి ఉందని బాహాటంగా వాదించటానికి వీలులేదు, యీమె తన స్వంత కుమార్తె! వివేకవంతురాలు. గాని ఒక్కవిషయం మాత్రం సంతోషం. ఏ కులస్థుడైనా, ఏలాంటి స్వభావస్థుడైనా "ప్రొఫెసర్"!

పెండ్లి మహావైభవంగా కాకపోయినా చట్టరీత్యా "రిజిష్టర్డు" పెండ్లి జరిగింది. సనాతనులు, కులం అనే కుక్కమంచాన కూలబడ్డ బాంధవులు కూడా "రామమోహనరావు" హోదాకు దాసులై హాజరయ్యారు. కానీ మూల మూలల్లో వరుడు "చాకలి" కులస్థుడట అంటూ మాటలు కరుచుకున్నారు. వకీలుగారి సమక్షంలో మాత్రం "మీ అమ్మాయికి చాలా విశాలఆదర్శం ఉంది" అంటూ స్తోత్రించారు. చండశాసనులు.

"శీలావతి" యింకా ఎం. ఏ. చదువుతూనే యుంది. "రాజు" మాత్రం ఆమెను వెంటాడుతూనే యున్నాడు.

ఆనాడు "ప్రసాద్" అస్వస్థతచేత కాలేజీకి రాలేదు "శీలావతి" మాత్రం వేళకు వచ్చి రూంలోనికి వెళ్ళబోతువుంటే "రాజు" ఆమెను గట్టిగా పట్టుకుని ముద్దిడబోయాడు. చుట్టు ప్రక్కల ఉన్నవారంతా కేరింతలు వేసారు. "రాజు" తాలూకా మూక "వెల్ డన్" అంటూ వాన్ని మరీ ప్రోత్సాహమిచ్చారు. "శీలావతి" మానాభిమానంతో కంపించుకపోయింది. ఒక్క చెంపపెట్టుతో "రాజు" మైకం వదిలించింది. ప్రతీకారంగా ప్రిన్సిపాల్ రూంలోకి వెళ్ళింది. మేం అంతా ఆశ్చర్య

(తరువాయి 26వ పేజీలో)

ఎప్పుడూ
పోల్చవద్దు...



దానివలన నిరాశకీ, నిస్పృహకీ అవకాశం ఏర్పడుతుంది! ఆ విధముగానే మెట్రిక్ తూనికలను, కొలమానాలను పాతవియైన సేరు, వీశ మొదలైన వాటితో పోల్చినా అంతే అవుతుంది. దానివలన మీ కాలం వృథాకావడమే కాకుండా మీరు నష్టపోవడంకూడా జరుగవచ్చును.

త్వరితముగాను, న్యాయముగాను క్రయ విక్రయాలు జరుగేడానికి
మెట్రిక్ మానాలను ఉపయోగించండి

(6వ పేజీ తరువాయి)

పడ్డాం. భయంతో వణికి పోయాం. "లీలావతి" ని ఆపి వేద్దాం అనుకున్నాం. గానీ అంతలోనే "రాజు" కు కబురు వచ్చిది. "రాజు" నిర్భయంతో షర్టు తాలూకా "కాలరు" పైకి యెత్తుకుంటూ సినిమాలలో హీరోలులా లోనికి వెళ్ళాడు. వీడు ప్రవేశించిన పది నిమిషాలవరకు లోన ఏమైందో తెలీదు. అంతలో ప్రిన్సిపాల్ గారి నవ్వు మాత్రం వినబడింది. అంతలోనే

"ఈజిట్ సో" అన్నారు "ప్రిన్సిపాల్"

"యస్! యూగో త్రూదట్ లెటర్" అన్నాడు రాజు!

అమ్మాయ్ "లీలావతి"! యిది చాలా తప్పుపని. నీవు వివాహితవు. యికమీదట అలా జరక్కుండానైనా నడచుకో! అన్నారు "ప్రిన్సిపాల్" ఏదో బోధ చేసేటట్టు!

ఒక్క నిమిషం నిశ్శబ్ధం.

"సార్! యిది అంతా "ఫాల్స్" అంటూ "లీలావతి" పెద్ద కేక వేసింది.


నో! నో!! ట్రూ అంటూ "రాజు" అరిచాడు!

అసలు విషయం బయలు పడింది. "రాజు" కు "లీలావతి" ప్రేమ లేఖ అంటూ గోడలు నిండిపోయాయ్! ఏ భర్త ఓర్వగలడు? ఏ పురుషుడు సహించి ఊరుకో గలడు? ? "ప్రసాద్" "లీలావతి"ని మందలించాడు. యెంతైనా నిజం ఉంటుందని వారించాడు. తన కట్టు బొట్లు తప్పి పోయాయ్! తుదకు "లీలావతి" జాణగా "ప్రభాకర్" దృష్టిలో పరిణమించ బడింది. తండ్రిగారు గుమ్మం త్రొక్కనీయలేదు. ఆ మారణహోమంలో ఒక ఎండిపోయిన పుల్లలా తయారయింది. శాంతికని "లీలావతి" ఒకనాడు బావిలో పడి ప్రాణత్యాగం కావించింది.

ఆమె మరణించిన తరువాత తెలిసివచ్చింది. "రాజు" కు వరుసకు చెల్లెలు అయి "సరోజ" ఆ కాలేజీలోనే ఫైనల్ ఇయర్ చదువుతూఉండేదట! ఆమెయే ఆ ప్రేమలేఖ సృష్టించి ఆనాడు "రాజు" అక్రమ ఆచరణలో సహాయ పడిందట! ఆమెయే యిలా యీనాడు పిచ్చిగా రోడ్ల వెంబడి తిరుగుతూ వుంది. చేసిన పాపం యెవరు అనుభవిస్తారు? అన్యాయం గావించిన దానికంటే ప్రోత్సాహ మిచ్చిన వారికే దండన యెక్కువ. అదే నరక కూపం. అందుకే "సరోజ" ఆనాడు తల్లి దండ్రులను ఎదిరించి ఒక పరాయి వాడితో పారిపోయి వాడిచేత తృణీకరించబడి, తుదకు బజారుపాలై పిచ్చిదై శరీరం నిండా అంగవస్త్రానికైనా నోచుకోక, చింకిరి బట్టలతో తిరుగుతూ ఉంది.

"యిక పదండి, రాత్రి చాలా అయింది. నిద్రపోదురు గాని" అంది "సుజాత"!

విచార హృదయంతో



Edited and Published by A. N. Raghavachar, No, 32, Krisnappa Naick Tank St., Madras-
Printed by V. Kuppuswamy Chetty. Bharathamatha Press, No. 39 Anderson St., Madras-1